www.prajasakti.com

ప్రజాశక్తి

ఆదివారం 29 అక్టోబర్ 2023

5

అన్నమయ్య



కర్నూలులో జోనల్ స్థాయి చేపల ఫుడ్ ఫెస్టివల్

ప్రజాశక్తి - రాయచోటి

కర్నూలులోని రావూరి గార్డెన్స్‌లో నవంబర్ 3, 4, 5వ తేదీల్లో జోనల్ స్థాయి (ఉమ్మడి కడప, కర్నూలు, అనంతపురం జిల్లాల స్థాయిలో) రొయ్యలు, చేపల ఫుడ్ ఫెస్టివల్ నిర్వహించనున్నట్లు కలెక్టర్ గిరీష తెలిపారు. శనివారం సాయంత్రం స్థానిక కలెక్టరేట్‌లోని తన చాంబర్‌లో కలెక్టర్ గిరీష రొయ్యలు, చేపల ఫుడ్ ఫెస్టివల్‌కు సంబంధించిన పోస్టర్‌ను విడుదల చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రొయ్యలు, చేపలు తినడం వల్ల కలిగే ఆరోగ్య ప్రయోజనాలను ప్రజలందరికీ తెలిపేందుకు కర్నూలులో జోనల్ స్థాయి ఫుడ్ ఫెస్టివల్ జరగనుందని తెలిపారు. ఈ ఫిష్ ఫెస్టివల్‌ను అన్నమయ్య జిల్లా ప్రజలందరూ సందర్శించి చేపలు, ప్రాన్స్ తినడం వల్ల కలిగే ఆరోగ్య ప్రయోజనాలను తెలుసుకొని తమ తమ భోజనంలో వీటిని భాగంగా చేసుకోవాలని సూచించారు. జిల్లా మత్స్య శాఖ అధికారి సుస్మిత మాట్లాడుతూ అన్నమయ్య జిల్లా ప్రజలకు రొయ్యలు, చేపలలో ఉండే పోషక విలువల గురించి అవగాహన కల్పించేందుకు ఫుడ్ ఫెస్టివల్‌ను నిర్వహిస్తున్నామన్నారు. జిల్లా ప్రజలందరూ భాగస్వామ్యం కావాలని తెలిపారు.

అంగన్వాడీల అవస్థలు

నత్తనడకన భవన నిర్మాణాలు

ఇరుకు గదుల్లో విద్యార్థుల ఇబ్బందులు

మౌలిక వసతుల లేమితో అంగన్వాడీ విద్య

ప్రభుత్వ పనులతో చిన్నారుల చదువు గాలికి



నత్తనడకన సాగుతున్న అంగన్వాడీ భవన నిర్మాణం

ప్రజాశక్తి - రాయచోటి

ప్రభుత్వ చర్యలతో అంగన్వాడీలు నానా అవస్థలు పడుతున్నారు. అంగన్వాడీ కేంద్రాలంటే చిన్నారులకు విద్య నేర్పించే అమ్మ వడి లాంటిది. ఇక్కడ పిల్లలకు మొదటగా ఆటల పాటలలో చదువు చెప్పిస్తారు. అంగన్వాడీ టీచర్లు వారిని మెప్పించి రప్పించే విధంగా విద్యా బోధన కొనసాగుతుంది. పైగా చిన్నారులతోపాటు గర్భిణులకు, బాలింతలకు పౌష్టికాహారం, గుడ్లు, వైద్యపరీక్షలు చేస్తుంటారు. అన్నమయ్య జిల్లాలో మెయిన్ అంగన్వాడీ కేంద్రాలు 1877, మినీ అంగన్వాడీ కేంద్రాలు 398 ఉన్నాయి. వీటిలో మెయిన్ 929, మినీ 86 అంగన్వాడీ కేంద్రాలు సొంత భవనాల్లో నడుస్తున్నాయి. మిగిలినవి మెయిన్ 639, మినీ 183, మెయిన్ ఉచిత అంగన్వాడీ కేంద్రాలు 309, ఉచిత అంగన్వాడీ కేంద్రాలు 129 అద్దె భవనాల్లో నడుస్తున్నాయి. జిల్లా వ్యాప్తంగా మొత్తం 2,275 భవనాలున్నాయి. అలాంటి కేంద్రాల్లో పనిచేసే అంగన్వాడీ టీచర్లకు ప్రభుత్వం అనేక రకాల పనులు అప్పగించడం వల్ల చిన్నారుల చదువు పక్కదారి పడుతోంది. దీనికి తోడూ గ్రామ, మండల, పట్టణ స్థాయిలోనూ ఈ కేంద్రాలపై సంబంధితాధికారుల పెత్తనం ఎక్కువ కావడం, వారిని బెదిరించడం, చెప్పినట్లు వెనకపోతే పనిలో నుంచి తీసేస్తామంటూ హుకుంలు జారీ చేయడం వంటివి కూడా పరిపాటిగా మారింది. అంగన్వాడీ కేంద్రాల ద్వారా చిన్నపిల్లలకు చక్కటి విద్యా బోధన అందించి వారికి పాఠశాలకు వెళ్లేసరికి ప్రాథమిక విద్యను అందించేలా తర్ఫీదునిస్తారు. ఇటీవల ప్రభుత్వం అంగన్వాడీ కార్యకర్తలను బిఎల్ఒలుగా పని చేయాలంటూ చేయాలంటూ వారికి అదనపు పని భారం అప్పగించడంతో నానా ఇబ్బందులు పడుతున్నారు. దీనికి తోడు జనన, మరణ, గర్భిణుల నమోదు, వారి ఎత్తు, బరువు, పోషకాహారం, పలు రకాల పనులు కూడా ఈ కేంద్రాల ద్వారానే అందేలా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుంది. అధికారుల తనిఖీలు ఎక్కువ కావడం కేంద్రాల్లో అన్ని రికార్డులు సక్రమంగా చూసుకుంటూ మరో వైపు చిన్నారులకు, గర్భిణులకు, బాలింతలకు పౌష్టికాహారం అందించడం అంగన్వాడీ కార్యకర్తలకు తలకు మించిన భారంగా మారింది. దీనికి తోడు జీతం బెత్తెడు పని బారుగా మారిందని వాపోతున్నారు. జిల్లాలోని చాలా కేంద్రాలకు సొంత భవనాలు లేవు. చాలా వరకు వసతులు సక్రమంగా లేని అద్దె భవనాల్లో కొనసాగిస్తున్నారు. చివరకు అద్దె కూడా కార్యకర్తలే చెల్లించే పరిస్థితి దాపురించింది. జిల్లా మొత్తం మీద అంగన్వాడీల పరిస్థితి దయనీయంగా ఉంది. అంగన్వాడీలకు వేతనాలు సక్రమంగా అందకపోవడం, వంట నిర్వహణకు బిల్లులు అందకపోవడం, అప్పులు చేసి మరీ కేంద్రాలను నడపాల్సిన దుస్థితి ఏర్పడింది. ముఖ్యంగా అంగన్వాడీ కేంద్రాల్లో విద్యుత్తు, తాగునీరు, మరుగుదొడ్లు వంటివి కచ్చితంగా ఉండాలంటూ ఆదేశాలు జారీ చేస్తున్నారు. చిన్న భవనాలకు ఇలాంటి పరిస్థితులన్నీ ఉండడం చాలా అరుదు. చాలాచోట్ల ఉన్నత పాఠశాలలో అంగన్వాడీ కేంద్రాలు కొనసాగుతున్నాయి. కొన్ని చోట్ల అయితే శిథిలావస్థలో ఉన్న భవనాలలో నడుపుతున్నారు. అక్కడ ఎప్పుడు ఏ ప్రమాదం ముంచుకొస్తుందో భయం భయంగా చిన్నారులు విద్యాబోధన సాగించాల్సిన పరిస్థితి నెలకొంది. నాడు- నేడు కింద కొన్ని గ్రామాలలో అంగన్వాడీ కేంద్రాలను భవనాలను నిర్మిస్తున్నారు. అవీ చాలా చోట్ల సకాలంలో బిల్లులు అండ కపోవడంతో నత్తనడకన భవన నిర్మాణాలు పనులు జరుగుతున్నాయి. ఇప్పటికైనా ప్రజా ప్రతినిధులు, సంబంధిత అధికారులు స్పందించి జిల్లా వ్యాప్తంగా సొంత అంగన్వాడీ భవన నిర్మాణాలను కేంద్రాలను ఏర్పాటు చేయాలని అంగన్వాడీ కార్యకర్తలు కోరుతున్నారు.

సొంత భవనాలను ఏర్పాటు చేయాలి

అన్నమయ్య జిల్లాలో అద్దె భవనాల్లో అంగన్వాడీ కేంద్రాలు నడుస్తున్నాయి. కొన్ని నాడు - నేడు కింద నిర్మాణం చేపట్టినా పనులు నత్త నడకన సాగుతున్నాయి. మిగిలిన ఎప్పుడు మంజూరు చేస్తారో తెలియని పరిస్థితి. ప్రభుత్వం చెప్పేది ఒకటి చేసేది మరొకటిగాఉంది. కొన్ని కేంద్రాలలో మౌలిక వసతులు లేక విద్యార్థులు, గర్భిణులు, బాలింతలు ఇబ్బందులు పడుతున్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి అంగన్వాడి కేంద్రాలకు సొంత భవనాలు నిర్మించాలి.



-పి.రాజేశ్వరి,అంగనవాడీ జిల్లా కార్యదర్శి, అన్నమయ్య జిల్లా.

వాల్మీకి జీవితం ఆదర్శనీయం : కలెక్టర్



వాల్మీకి చిత్రపటానికి నివాళులర్పిస్తున్న కలెక్టర్ గిరీష

ప్రజాశక్తి - రాయచోటి

రామాయణాన్ని రచించిన వాల్మీకి మహర్షి జీవితం ఆదర్శనీయమని, ఆయన అడుగు జాడల్లో ప్రతి ఒక్కరూ నడవాలని కలెక్టర్ గిరిష పిఎస్ పేర్కొన్నారు. శనివారం స్థానిక రాయచోటిలోని కలెక్టరేట్‌లో వెనుక బడిన తరగతుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో మహర్షి వాల్మీకి జయంతిని ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి కలెక్టర్ ముఖ్య అతిథిగా హాజరై వాల్మీకి మహర్షి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన నేడు మహర్షి వాల్మీకి జయంతిని రాష్ట్ర పండుగగా జరుపుకుం టున్నామన్నారు. కృషి ఉంటే మనుషులు రుషుల వుతారు అని తెలియజేయడానికి వాల్మీకి మహర్షి ఒక ఉదాహరణ అని అన్నారు. బోయ కులాని చెందిన వాల్మీకి రామాయణాన్ని రచించి మహర్షి అయ్యాడన్నారు. కార్యక్రమంలో డిఆర్ఒ సత్యనారాయణ, ఎఒ బాలకృష్ణ, జిల్లా వెనుక బడిన తరగతుల సంక్షేమ అధికారి సందప్ప పాల్గొన్నారు.

ఆదికవి వాల్మీకి : ఎమ్మెల్యే

రాయచోటి టౌన్ : ధర్మాలకు అధిక ప్రాధాన్యత ఇస్తూ సమాజంలో మానవతా విలువలు పెంపొందటానికి దోహదం చేసిన మహోన్నతుడు శ్రీ వాల్మీకి మహర్షి అని వైఎస్ఆర్ సిపి రాయచోటి అన్నమయ్య జిల్లాఅధ్యక్షుడు, ఎంఎల్ఎ శ్రీకాంత్‌రెడ్డి అన్నారు. శనివారం రాయచోటి పట్టణంలోని బస్ స్టాండ్ మార్గంలో వాల్మీకి విగ్రహావిష్కరణ, జయంతి వేడుకలును వాల్మీకి సంఘ జిల్లా అధ్యక్షుడు గువ్వల బుజ్జిబాబు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మున్సిపల్ చైర్మన్ ఫయాజ్ బాష ,కౌన్సిలర్లుతో కలసి ఆయన ముఖ్య అతిధిగా పాల్గొన్నారు. వాల్మీకి విగ్రహాన్ని అవిష్కరించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ రామాయణాన్ని లోకానికి పరిచయం చేసిన ఆదికవి వాల్మీకి మహర్షి అని అన్నారు. వాల్మీకులును ఎస్‌టిలో చేర్చే అంశం పై కేంద్ర ప్రభుత్వంతో రాష్ట్ర ప్రభుత్వం చర్చిస్తోందన్నారు. వాల్మీకుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్నామన్నారు. కార్యక్రమంలో వైస్ చైర్మన్ ఫయాజర్ రెహమాన్, కౌన్సిలర్లు గువ్వల లక్ష్మీదేవి, కసిరెడ్డి వెంకట నరసింహా రెడ్డి, రియాజ్, గౌస్ ఖాన్, ఫయాజ్ అహమ్మద్, షబ్బీర్, సుగవాసి ఈశ్వర్ ప్రసాద్,సుగవాసి శ్యామ్,పి ఆర్ టి యు రాష్ట్ర గౌరవాధ్యక్షుడు శ్రీనివాసరాజు,బి సి సెల్ విజయ భాస్కర్, లక్కిరెడ్డిపల్లె బిసి నాయకుడు విజయభాస్కర్, జిల్లా విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సభ్యుడు చుక్కా అంజనప్ప, గువ్వల జగదీష్ పాల్గొన్నారు

మదనపల్లె అర్బన్: మదనపల్లె నియోజకవర్గం పరిధిలోని వాల్మీకిబోయ కులస్తులు పార్టీలకు అతీతంగా వాల్మీకి మహర్షి జయంతి ఉత్సవాలను నిర్వహించాలని వాల్మీకీ రిజర్వేషన్ సాధన సమితి అధ్యక్షులు పొదల నరసింహులు పేర్కొన్నారు. శనివారం పట్టణంలోని చిత్తూరు బస్టాండ్ వాల్మీకి సర్కిల్‌లో వాల్మీకి మహర్షి విగ్రహానికి పూలమాలలు వేసి పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో ఉమ్మడి చిత్తూరు జిల్లా అధ్యక్షురాలు మాలతి బొగ్గిటి క్రిష్ణమూర్తి, మారా కృష్ణమూర్తి, ఉడుము శంకర, సరోజమ్మ, గౌరమ్మ, కమలమ్మ, గాయిత్రి, శ్రీనివాసులు, కమలాకర్, గిరిధర్, కాటినేని సూరి, శ్రీరాములు, మల్లికార్జున, ఈశ్వర్, రామకృష్ణ, శ్రీనివాసులు పాల్గొన్నారు.

రాజంపేట అర్బన్ : పట్టణంలో వాల్మీకి జయంతిని ఆ సంఘం నాయకుల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జడ్‌పి చైర్మన్ ఆకేపాటి అమర్నాథ్ రెడ్డి, మున్సిపల్ చైర్మన్ పోలా శ్రీనివాసులురెడ్డి పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా అమర్నాథ్‌రెడ్డి మాట్లాడుతూ ధర్మాన్ని ఎలా రక్షించాలో వాల్మీకి మహర్షి తన రామా యణం ద్వారా ప్రజలకు అందించి మనిషిని సన్మార్గంలో నడిపించేందుకు విశేష కృషి చేశారని అన్నారు. ఈ కార్యక్రమంలో వాల్మీకి సంఘం నాయకులు విశ్రాంత డిప్యూటీ కలెక్టర్ ఈశ్వరయ్య, పెంచలయ్య, శంకరయ్య, శ్రీహరి, నాగరాజ, నరసింహ, గణేష్, మణి, వెంకటేష్ పాల్గొన్నారు.

ప్రభుత్వాల వైఫల్యాలను ఎండగడుతాం

ప్రజాశక్తి - రాయచోటి



సమావేశంలో మాట్లాడుతున్న డిసిసి అధ్యక్షులు

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల వైఫల్యాలను ప్రజల్లో ఎండగడుతామని డిసిసి అధ్యక్షులు షేక్ అల్లాబకష్ అన్నారు. శనివారం ఆయన పార్టీ కార్యాలయంలో విలేకరుల సమావేశంలో మాటాడుతూ రాష్ట్ర ప్రభుత్వానికి రాజ్యాంగం పట్ల విశ్వాసం లేదని, న్యాయ వ్యవస్థల పట్ల గౌరవం లేదని తెలిపారు. ఎస్‌సి, ఎస్‌టి, మైనార్టీలను కేవలం ఓటు బ్యాంకులుగా చూసే నీచాతి నీచమైన పాలన సాగుతుంది అన్నారు. అధికారం మొత్తం ఒకరిద్దరు చేతుల్లోనే కేంద్రీకృత మైందని, మంత్రులు ఉత్సవ విగ్రహాలుగా మారారని విమర్శించారు. స్థానిక సంస్థలు నిర్వీర్యమయ్యాయని చెప్పారు. వైసిపి, బిజెపి పాలనలో ప్రజాస్వామ్యం ప్రమాదంలో పడిందని, చీకటి పాలన సాగుతుందని, వ్యక్తి స్వేచ్ఛ నశించి పోయిందని ఆయన అన్నారు .పిసిసి మార్గదర్శకత్వంలో త్వరలో జిల్లాలోని అన్ని మండలాలు, గ్రామాలకు చెందిన కాంగ్రెస్ కమిటీ ఆధ్వర్యంలో ఎక్కడికక్కడ యాత్రలు సాగుతాయి అన్నారు. ప్రజలను చైతన్య పరచడమే లక్ష్యంగా సాగే యాత్రలను విజయవంతం చేద్దాం అన్నారు. కార్యక్రమంలో రాయచోటి, చిన్నమండెం మండల అధ్యక్షులు రమణ, నూరుల్లా పాల్గొన్నారు.

'బాబు'ను 50 రోజులుగా జైలులో ఉంచడం దారుణం

ప్రజాశక్తి - రాయచోటి

మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అక్రమ కేసులతో 50 రోజులుగా జైల్లో ఉంచడం హేయమైన చర్య అని మాజీ ఎమ్మెల్యే, టిడిపి నియోజకవర్గ నాయకులు ఇన్‌ఛార్జి ఆర్ రమేష్ కుమార్‌రెడ్డి పేర్కొన్నారు. శనివారం తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ చంద్రబాబు నాయుడు పై కోర్టులో విచారణ సక్రమంగా జరగకుండా వైసిపి నాయకులు అడ్డుగా పదే పదే పిటిషన్లు వేయడం దారుణం అన్నారు. రోజురోజుకీ చంద్రబాబు ఆరోగ్యం దెబ్బతింటున్న సామాన్యుడికి జరిగే న్యాయం సైతం తమ అధినేతకు జరగడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్ర అభివృద్ధికి అహర్నిశలు కృషి చేసిన మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబుకు కనీస హక్కులు లేకుండా చేయడం దుర్మార్గం మైన చర్య అన్నారు. వైసిపి ప్రభుత్వం తన కార్యకర్తల కోసం భూపందేరం మొదలుపెట్టింది అన్నారు. నిరుపేదలకు ఇవ్వాల్సిన భూములు వైసిపి పెద్దల కుటుంబ సభ్యులకు చెందుతున్నాయని తెలిపారు. వైసిపి ప్రభుత్వం లోని ఎమ్మెల్యేలు ,ఎంపీలు అభివృద్ధి పనులలో భారీగా కమీషన్లు గుంజుతున్నారని పేర్కొన్నారు. . రైతులకు ఇచ్చే పనిముట్లు, ట్రాన్స్‌ఫార్మర్ల ధరలు సైతం విపరీతంగా పెంచి అన్నదాతల నడ్డి విరుస్తున్నారన్నారు. రాష్ట్ర ప్రభుత్వ వైఫల్యాలను ప్రశ్నించకుండా చంద్రబాబును జైల్లో పెట్టారని వాపోయారు. తన భద్రతపై చంద్రబాబు రాసిన లేఖపై వైసీపీ నేతలు వ్యంగ్యంగా మాట్లాడడం సిగ్గుమాలిన చర్య అన్నారు. టిడిపి కార్యకర్తల ఓట్లు తొలగిస్తూ రాబోయే ఎన్నికల్లో గెలుపొందేందుకు నీచ రాజకీయాలకు తెగబడుతిందని విమర్శించారు. వైసిపిలోని కొంతమంది పనికిమాలిన మంత్రులు చంద్రబాబును జైలు నుంచి బయటకు రానీయకుండా చేస్తామనడం వారి అవివేకానికి నిదర్శనం చెప్పారు. చంద్రబాబు బయటకు వచ్చిన వెంటనే యువగళం పాదయాత్రతో పాటు చంద్రబాబు రాష్ట్ర వ్యాప్త పర్యటనలు కొనసాగుతాయి అన్నారు. వైసిపి అరాచకాలను ప్రజలు గమనిస్తున్నారని రాబోయే ఎన్నికలలో తగిన బుద్ధి చెప్తారని హెచ్చరించారు. సమావేశంలో టిడిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గాజుల ఖాదర్ బాషా, టిడిపి రాజంపేట పార్లమెంట్ నిర్వహ క కార్యదర్శి కూనాసి సుబ్బరాజు యాదవ్ పాల్గొన్నారు.



మీడియాతో మాట్లాడుతున్న ఆర్. రమేష్‌కుమార్‌రెడ్డి

రీ-సర్వేను వేగవంతం చేయాలి

రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి డాక్టర్ కె.ఎస్.జవహర్‌రెడ్డి

ప్రజాశక్తి - రాయచోటి

రీ-సర్వే పనుల ప్రక్రియను వేగవంతం చేసి నిర్ణీత కాల పరిమితిలోగా పూర్తి చేయాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి డాక్టర్ కేఎస్ జవహర్ రెడ్డి అన్ని జిల్లాల కలెక్టర్లను ఆదేశించారు.శనివారం విజయవాడ నుంచి రెవెన్యూ, రీసర్వే, జాతీయ రహదారులకు భూ సేకరణ, ఎంపిఎఫ్‌సి గోడౌన్‌లకు భూ కేటాయింపు, వ్యవసాయం, పశుసంవర్ధక, డెయిరీ డెవలప్మెంట్, హౌసింగ్, ఇంటి పట్టాలు, ఇళ్ల నిర్మాణం, పిఆర్ అండ్ ఆర్‌డి ప్రాధాన్యత భవనాలు, ఉపాధి హామీ - వేజ్ జనరేషన్, స్వామిత్వ, జల్ జీవన్ మిషన్ అంశాలపై అన్ని జిల్లాల కలెక్టర్ లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. రాయచోటి కలెక్టరేట్‌లోని మినీ విసి హాల్ నుంచి కలెక్టర్ గిరీష పిఎస్, డిఆర్ఒ సత్యనారాయణ వివిధ శాఖల జిల్లా అధికారులు హాజరయ్యారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి మాట్లాడుతూ అన్ని జిల్లాలలో జరుగుతున్న రీ-సర్వే పనుల ప్రగతిపై పకడ్బందీ ప్రణాళిక రూపొందించుకొని సర్వే కార్యక్రమాన్ని నిర్దేశించిన గడువు లోపల పూర్తి చేయాలన్నారు. ఇందులో భాగంగా గ్రౌండ్ ట్రుతింగ్, వెక్టొరైజేషన్, విలేజ్ సెక్రటరీ, విఆర్ఒ, ఆర్‌డిఒ జెసి లాగిన్ లలో డేటా ఎంట్రీ పక్కాగా జరగాలన్నారు. మల్టీపర్పస్ ఫెసిలిటీ సెంటర్ల నిర్మాణాన్ని త్వరితగతిన పూర్తిచేయాలన్నారు. ఈ పనులకు సంబంధించిన బిల్లుల, చెల్లింపులను ఎప్పటికప్పుడూ ఆన్‌లైన్‌లో అప్లోడ్ చేయాలని పనుల పురోగతిపై ప్రత్యేక శ్రద్ధ వహించాలన్నారు. ఇ-క్రాప్ వివరాలను సంబంధిత ఆర్‌బికెల వద్ద సామాజిక తనిఖీ కోసం ప్రదర్శించాలన్నారు. ఫార్మర్ ఇ కెవైసి వంద శాతం పూర్తి చేయాలన్నారు. ఆర్‌బికెల ద్వారా రైతులకు అవసరమైన మందులు అందుబాటులో ఉంచాలన్నారు. కౌలు రైతులకు సిసిఆర్‌సి కార్డులపై బ్యాంకుల నుంచి పంట రుణాలు ఇచ్చేలా ఎల్‌డిఎం చర్యలు చేపట్టాలన్నారు. జగనన్న పాల వెల్లువ కార్యక్రమంలో పశు సంవర్ధక శాఖ, డిఆర్‌డిఎ, మెప్మా శాఖలు సమన్వయంతో చేయూత కింద లబ్దిదారుల ఎంపిక, బ్యాంకుల ద్వారా రుణాలు మంజూరు, పాడి పశువుల కొనుగోలు పాల వెల్లువ కార్యక్రమంలో వాటిని వినియోగించేలా మరింత మెరుగైన చర్యలు చేపట్టాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తున్న జగనన్న హౌసింగ్ ఇళ్ల నిర్మాణాలకు నీటి సౌకర్యం, విద్యుత్తు కనెక్షన్ ఇచ్చి నిర్మాణాలను మరింత వేగవంతం చేయాలన్నారు.



వీడియో కాన్ఫరెన్సులో పాల్గొన్న కలెక్టర్ గిరీష

జల్ జీవన్ మిషన్ కింద హర్ ఘర్ జల్ కార్యక్రమంలో తాగు నీటి కొళాయి కనెక్షన్లను వెంటనే పూర్తి చేయాలన్నారు. కలెక్టర్ గిరీష మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తున్న ప్రభుత్వ ప్రాధాన్యతా భవనాలైన గ్రామ వార్డు సచివాలయాలు, రైతు భరోసా కేంద్రాలు, వైఎస్ఆర్ హెల్త్ క్లినిక్‌ల నిర్మాణ పనులు త్వరితగతిన పూర్తి చేయాలన్నారు. ప్రతి మండలానికీ వారానికి నిర్దేశించిన లక్ష్యాలను ఆ వారంలోనే పూర్తి చేయాలని పంచాయతీ రాజ్ శాఖ ఇంజినీర్లను ఆదేశించారు. పూర్తి చేసిన భవనాలను వెంటనే సంబంధిత శాఖలకు అందజేసేందుకు చర్యలు చేపట్టాలన్నారు. జగనన్న హౌసింగ్ లే అవుట్ లో ఆర్చిల నిర్మాణాలు త్వరితగతిన పూర్తి చేయాలని పంచాయతీరాజ్ ఇంజనీరింగ్ అధికారులకు సూచించారు. జగనన్న హౌసింగ్ లేఔట్లలో ఆర్చిల నిర్మాణానికి రాష్ట్రవ్యాప్తంగా 100 కోట్లు కేటాయించారని మన జిల్లాలో కలికిరి తప్ప అన్ని మండలాలలో ఆర్‌బికెల నిర్మాణాలు వివిధ దశలలో ఉన్నాయని చెప్పారు. ఆర్చిల నిర్మాణానికి సంబంధించి మండలాలకు కేటాయించిన వీక్లీ టార్గెట్ తప్పక పూర్తి చేయాలన్నారు. జగనన్న హౌసింగ్ కాలనీలలో ప్రతి ఇంటికి తప్పక (సోక్ పిట్స్) ఇంకుడు గుంతలు నిర్మించాలన్నారు. ఇందుకు సంబంధించి కేంద్ర ప్రభుత్వం రూ. 600 ఇస్తుందని చెప్పారు. అన్నమయ్య జిల్లాకు సంబంధించి 48 వేల ఇంకుడు గుంతలు మంజూరయ్యాయన్నారు. ఇందులో కేవలం 669 మాత్రమే పూర్తి చేశారని చెప్పారు. జగనన్న హౌసింగ్ లేఔట్లలో ఇల్లు కట్టుకున్న ప్రతి ఒక్కరూ వ్యక్తిగత మరుగుదొడ్లు తప్పక నిర్మించుకోవాలన్నారు. వ్యక్తిగత మరుగుదొడ్ల నిర్మాణానికి ప్రభుత్వం రూ. 12 వేలు ఇస్తారన్నారు.

వైసిపి ప్రభుత్వంలోనే సామాజికాభివృద్ధి

ప్రజాశక్తి - రాయచోటి టౌన్

జగనన్న ప్రభుత్వంలోనే ముస్లిముల సామాజికాభివృద్ధి, ఆర్థికాభివృద్ధి జరిగిందని వైసిపి మైనార్టీ జిల్లా అధ్యక్షులు బేపారి మహమ్మద్ ఖాన్ అన్నారు. శనివారం మీడియా సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ ఎంపీ మిథున్‌రెడ్డి, ఎమ్మెల్యే శ్రీకాంత్ రెడ్డి, రాష్ట్ర మైనార్టీ అధ్యక్షుడు ఖాదర్ బాషా సహకారంతో మసీదులు అభివృద్ధికి, కృషి చేస్తానన్నారని చెప్పారు. 'హర్ దిల్ మే వైఎస్ఆర్, హమ్ సబ్ జగన్ కే సాథ్' కార్యక్రమం ద్వారా అన్నమయ్య జిల్లా వ్యాప్తంగా ఉన్న మసీదులను సందర్శిస్తున్నట్లు అయన తెలిపారు. రాయచోటి, రాజంపేట, కోడూరు, పీలేరు నియోజకవర్గంలో ఉన్న 272 మసీదులను స్థానికంగా ఉన్న మైనార్టీ నేతలతో కలిసి కార్యక్రమం నిర్వహిస్తున్నామని పేర్కొన్నారు. ఆయా మసీదులకు కావాల్సిన మౌలిక వసతులు, ఇమామ్, మౌజన్ లకు వేతనాలు అందుతున్నాయా లేదా అనే అంశాలపై వారితో చర్చించామని చెప్పారు. ఎక్కడైతే మసీదుల మౌలిక వసతులకు నిధుల తో పాటు వేతనాలు అంద నటువంటి వారి వివరాలను సేకరిం చామన్నారు. గడిచిన నాలుగేళ్లలో ముఖ్యమంత్రి జగన్ ప్రభుత్వంలో మైనార్టీలకు జరిగిన మేలును కూడా వివరించామన్నారు. ఇప్పటికీ జిల్లా వ్యాప్తంగా అరు నియోజకవర్గాలు వుండగా రాయచోటి, రాజంపేట, పీలేరు, కోడూరు నియోజకవర్గాల్లోని మసీదులను సందర్శించామని చెప్పారు. మిగిలిన మదనపల్లె, తంబళ పల్లె నియోజకవర్గాల ను కూడా త్వరలోనే సందర్శిస్తామన్నారు. నాలుగేళ్లలో డిబిటి ద్వారా వివిధ పథకాల కింద సుమారు 34,17,199 లక్షల మంది లబ్ధిదారుల బ్యాంక్ ఖాతాల్లోకి 11, 896 కోట్లు జమ చేసిందని వివరించారు. గత ప్రభుత్వ హయాంలో కంటే పది రెట్లు ఎక్కువ అని వివరించారు. ఇమామ్, మౌజాన్‌ల జీతాలను రూ.10 వేలు, రూ.5 వేలు చేసిన ఘనత ముఖ్య మంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి కి దక్కుతు ందన్నారు. కేంద్ర ప్రభుత్వం తెచ్చిన ఎన్ఆర్‌సి, ఎన్‌పిఆర్‌ను అమలు చేయబోమని ప్రభుత్వం అసెంబ్లీలో తీర్మానం చేసిందన్నారు.



మాట్లాడుతున్న బేపారి మహ్మద్‌ఖాన్

నారా భువనేశ్వరికి కువైట్ ఎన్ఆర్ఐల మద్దతు

ప్రజాశక్తి-రాజంపేట అర్బన్

నిజం గెలవాలి అని యాత్రను చేపట్టిన నారా భువనేశ్వరికి మద్దతుగా శనివారం ఎన్ఆర్ఐ టిడిపి కువైట్, జనసేన నాయకులుతో కలిసి తమ సంఘీభావాన్ని ప్రకటించారు. ఈ సందర్భంగా కువైట్ ఎన్ఆర్ఐ టిడిపి ప్రధాన కార్యదర్శి మారోతు మల్లి మాట్లాడుతూ నారా భువనేశ్వరి నిజం గెలవాలి బస్సు యాత్ర ద్వారా బాబు అక్రమ నిర్బంధాన్ని తట్టుకోలేక తెలుగుదేశం పార్టీ కుటుంబ సభ్యుల, కార్యకర్తల అగిన గుండెల కుటుంబాలను పరామర్శించి వారికి మేమున్నాం అని భరోసా కల్పిస్తున్నారని చెప్పారు. కార్యక్రమంలో గల్ఫ్ కౌన్సిల్ సభ్యులు కోడూరి వెంకట్, కోశాధికారి రాచూరి రెడ్డి మోహన్, జనసేన నాయకులు జిలకర మురళి, హరి రాయల్, ఎన్ఆర్ఐ టిడిపి కో-ఆర్డినేటర్లు కొలపనేని రమేష్, ముస్తక్ ఖాన్, ఒలేటి రెడ్డి చౌదరి, హేమంత్ రాయల్, శంకర్ యాదవ్, గుండె నాయుడు, మలిశెట్టి రవి, మహిళ నాయకులు నారాయణమ్మ, చంద్ర పాల్గొన్నారు.



బాబుతో నేను కరపత్రాలు ఆవిష్కరిస్తున్న ఎన్ఆర్ఐలు



రక్తదానం చేస్తున్న పోలీసు సిబ్బంది

రక్తదానం మరొకరి ప్రాణాన్ని కాపాడుతుంది : ఎస్‌పి

ప్రజాశక్తి - రాయచోటి టౌన్

పోలీసు అమరవీరుల సంస్మరణ దినోత్సవంలో భాగంగా శనివారం జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో రక్తదాన శిబిరాన్ని ఎస్‌పి బి కృష్ణారావు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రక్తదానం చేయడం వల్ల మరొకరి ప్రాణాలు రక్షించే వారమవుతామని శాంతి భద్రతల పరిరక్షణలో ప్రాణాలర్పించిన పోలీసు అమరవీరుల త్యాగాలను స్మరించుకోవడం మన బాధ్యత అని సమాజం కోసం వారు కుటుంబాల త్యాగాలను ఎప్పటికీ మరువాలేమని అన్నారు. రక్తదానం చేసిన వారిని ఆయన స్వయంగా అభినందించారు. ప్రజల రక్షణ కోసం అహర్నిశలు విధులు నిర్వర్తిస్తూ పోలీసులు రక్తదానం చేయడం అభినందనీయమని అన్నారు. రక్తం దానం చేయడంలో ఎలాంటి అపోహాలు ఉండకూడదని ప్రతి ఒక్కరూ రక్తదానం చేయడం వల్ల మరొకరి ప్రాణాలను కాపాడిన వారమవుతామని చెప్పారు. కార్యక్రమంలో అదనపు ఎస్‌పి డాక్టర్ వి బి రాజ్ కమల్, ఎఆర్ డిఎస్‌పి మహబూబ్ బాషా, ప్రభుత్వ వైద్యులు డాక్టర్ భార్గవ్, మహేశ్వర రాజు, సజ్జద్, సీనియర్ ల్యాబ్ టెక్నీషియన్ రఫీ, ఆర్ఐలు, ఆర్ఎస్ఐలు, సిబ్బంది పాల్గొన్నారు.

పీజీ విద్యార్థులకు ధ్రువ పత్రాలు ప్రదానం

ప్రజాశక్తి-రాజంపేట అర్బన్

శనివారం బోయినపల్లిలోని అన్నమాచార్య ఇంజినీరింగ్ కళాశాలలో 2021-2023 ఎంబిఎ, ఎంసిఎ డిగ్రీలు పూర్తి చేసుకున్న విద్యార్థులకు తాత్కాలిక ధృవపత్రాల ప్రదానోత్సవ కార్యక్రమం నిర్వహించారు. ముఖ్య అతిథిగా యోగివేమన యూనివర్సిటీ ఉపకులపతి, ప్రొఫెసర్ చింతా సుధాకర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కళాశాల సాధించిన విజయాలు పట్ల తమ హర్షం వెల్లబుచ్చారు. విద్యార్థులకు మంచి విద్యతోపాటు క్రమశిక్షణ నేర్పించడం ఎంతో గొప్ప విషయమని తెలియజేశారు. కళాశాల వ్యవస్థాపకులు డాక్టర్ చొప్పా గంగిరెడ్డి, వైస్ చైర్మన్ చొప్పా ఎల్లారెడ్డి, ప్రిన్సిపాల్ డాక్టర్ ఎస్.ఎం.వి నారాయణ మాట్లాడుతూ విద్యార్థుల జీవితంలో విలువలు, వైఖరిని బట్టి భవిష్యత్తు నిర్ణయించబడుతుందని తెలియజేశారు. విద్యార్థులకు భవిష్యత్తులో అపజయాలు ఎదురైనప్పుడు ధైర్యం కోల్పోకుండా ముందుకు నడవాలని సూచించారు. అన్నమాచార్య విద్యాసంస్థలు అందిస్తున్న సదుపాయాలను వివరించారు. విద్యార్థులు ఉన్నత స్థానాలను అధిరోహించాలంటే క్రమశిక్షణ, సమయపాలన, సమాజంపట్ల బాధ్యత, అంకితభావం కలిగి ఉండాలన్నారు. కార్యక్రమంలో కంట్రోలర్ ఆఫ్ ఎగ్జామినేషన్స్ ఎం.మారుతీ ప్రసాద్, అసిస్టెంట్ కంట్రోలర్ ఆఫ్ ఎగ్జామినేషన్స్ టి.ఎన్ రంగనాథమ్, వారి బృందం, డీన్లు, వివిధ విభాగాల విభాగాధిపతులు, అధ్యాపక బృందం, ఫిజికల్ డైరెక్టర్ డాక్టర్ బి.నాగముని, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.



విద్యార్థికి ధ్రువ పత్రాలు అందజేస్తున్న యాజమాన్యం


ఆరోగ్యశ్రీ కార్డులను పంపిణీ చేస్తున్న గీతాల నరసింహారెడ్డి

లబ్ధిదారులకు ఆరోగ్యశ్రీ కార్డులు పంపిణీ

ప్రజాశక్తి-నందలూరు

డాక్టర్ వైఎస్ఆర్ ఆరోగ్యశ్రీ ద్వారా సంవత్సరానికి ఐదు లక్షల వరకు ఉచిత ఆరోగ్య చికిత్సలు చెయించుకోవచ్చునని వైసిపి జిల్లా రైతు విభాగ ప్రధాన కార్యదర్శి గీతాల నరసింహారెడ్డి అన్నారు. శనివారం మండలం లోని నల్లతిమ్మాయపల్లె గ్రామపంచాయతీ కార్యాలయంలో సర్పంచ్ గీతాల శిరీష ఆధ్వర్యంలో లబ్ధిదారులకు ఆరోగ్యశ్రీ కార్డులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన సమావేశంలో ముఖ్య అతిథిగా విచ్చేసిన ఆయన మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఆయుష్మాన్ భారత్ ప్రధాన మంత్రి జన ఆరోగ్య యోజన , రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న డాక్టర్ వైఎస్ ఆర్ ఆరోగ్యశ్రీ, ఆరోగ్య సంరక్షణ పథకం ద్వారా కార్డులుపంపిణీ చేసి నట్లు తెలిపారు. ఆరోగ్యశ్రీ యాప్‌పై ప్రతి ఒక్కరికీ అవగాహన కలిగి ఉండా లన్నారు. ఆరోగ్యశ్రీపై అవగాహన కలిగి ఉన్నప్పుడే ప్రతి ఒక్కరూ వినియో గించుకు నేందుకు వీలవుతుందని అన్నారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి భ్రమ రాంబికా, ఎంపిటిసి సభ్యులు రామచంద్రయ్య, సచివాల యసిబ్బంది, వాలంట రీలు, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

మేడా బాబుతో గంటా నరహరి భేటీ

ప్రజాశక్తి-నందలూరు

మండల పరిధిలోని చెన్నయ్యగారిపల్లిలో శనివారం టిడిపి నాయకులు మేడా విజయశేఖర్‌రెడ్డితో టిడిపి పార్లమెంట్ అభ్యర్థి గంటా నరహరి భేటీ అయ్యారు. గంటా నరహరి మేడా బాబును కలసి శాలువాతో ఘనంగా సత్కరించి పార్టీ అభ్యున్నతికి కృషి చేయాలని, నియోజకవర్గంలో టిడిపి జెండా ఎగరవేసేందుకు అందరినీ కలుపుకొని సమిష్టిగా కృషి చేయాలని కోరారు. కార్యక్రమంలో టిడిపి రూరల్ మండల అధ్యక్షులు గన్నే సుబ్బ నరసయ్య నాయుడు, మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ ఎద్దుల విజయసాగర్, బీసీ నాయకులు రాము యాదవ్ పాల్గొన్నారు.


విద్యార్థులను అభినందిస్తున్న పాఠశాల డైరెక్టర్ డాక్టర్ ప్రదీప్

రాష్ట్ర స్థాయి స్కేటింగ్‌కు విజ్‌డమ్ విద్యార్థులు ఎంపిక

ప్రజాశక్తి-రైల్వేకోడూరు

స్థానిక గాంధీనగర్‌లో గల విజ్‌డమ్ సిబిఎస్‌ఇ స్కూల్ విద్యార్థులు రాష్ట్రస్థాయి స్కేటింగ్ పోటీలకు ఎంపికైనట్లు పాఠశాల డైరెక్టర్ డాక్టర్ ప్రదీప్, అడ్మిన్ డైరెక్టర్ మదహన్‌మోహన్ తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈనెల 27న స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ వారు కడప మున్సిపల్ గ్రౌండ్స్‌లో అంతర్‌జిల్లా స్థాయిలో స్కేటింగ్ పోటీలను నిర్వహించారని, స్కేటింగ్ పోటీలలో అండర్-11 స్కేటింగ్ బాలుర విభాగంలో ఎం.రేవంత్ మొదటి స్థానం, ఎం.పునీత్‌రాయ్, రెండవ స్థానం,అండర్-11, బాలికల విభా గంలో ఎస్.సన రెండవస్థానం కైవసం చేసుకున్నారని తెలిపారు. నవం బర్‌లో జరిగే రాష్ట్రస్థాయి పోటీలకు మీరు ఎంపికయ్యారని తెలిపారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు, వ్యాయామ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.


ఆక్రమణతొలగించడానికి సిద్ధంగా ఉన్న సిబ్బంది

ఆక్రమణల తొలగింపు

ప్రజాశక్తి-పుల్లంపేట

మండల కేంద్రంలోని చిట్వేలి - బైపాస్ రోడ్డులో ఆక్రమణలకు గురైన భవనములను శనివారం స్థానిక తహశీల్దార్ నరసింహకుమార్ ఆధ్వర్యంలో ఆక్రమణలకు గురైన భవనాలను తొలగించడం జరిగింది. గతంలో భవన యజమానులకు నోటీసులు జారీ చేసినా కూడా వారు ఆక్రమణలను తొలగించడం లేదని, తామే ఆక్రమణలు తొలగిస్తున్నామని చెప్పారు. స్థానిక భవన యజమానుల అభ్యర్థన మేరకు ఈ నెల 31 వరకు భవన యజమానులు వారి ఇంటి దగ్గర ప్రభుత్వం మార్క్ ఇచ్చినంత వరకు ఆక్రమణలు తొలగించాలన్నారు. లేని యెడల తామే జెసిబిలతో తొలగిస్తామని చెప్పారు.



మాట్లాడుతున్న జిల్లా జడ్జి ఎస్.కృష్ణన్‌కుట్టి

వృద్ధాశ్రమాన్ని సందర్శించిన జిల్లా జడ్జి

ప్రజాశక్తి-రామాపురం

మండలంలోని బండపల్లి పంచాయతీ ప్రేమాలయం వృద్ధాశ్రమాన్ని శనివారం ఐదవ అదనపు జిల్లాజడ్జి ఎస్.కృష్ణన్‌కుట్టి సందర్శించి వృద్ధులకు పండ్లు పంచి పెట్టారు. వారి యోగక్షేమాలను అడిగి తెలుసుకున్నారు. వృద్ధాశ్రమ పరిసరా లను పరిశీలించారు. వృద్ధులకు రావలసిన బెనిఫిట్స్ ఏమైనా ఉంటే అందేలా సహకరిస్తాన్నారు. పెన్షన్లు, రేషన్ అదేవిధంగా చేస్తా మని చెప్పారు. జడ్జి వెంట కో-ఆర్డినేటర్ సుబ్బయ్య, ధర్మేందర్‌రెడ్డి పాల్గొన్నారు.

పౌష్టికాహారాన్ని సక్రమంగా పంపిణీ చేయాలి

ప్రజాశక్తి-తంబళ్లపల్లె

అంగన్వాడీ కేంద్రాలలో అంగన్వాడీ కార్యకర్తలు పౌష్టికాహారాన్ని సకాలంలో సక్రమంగా లబ్ధిదారులకు పంపిణీ చేయాలని ఐసిడిఎస్ సూపర్వైజర్ ధనలక్ష్మి కోరారు. శనివారం ఐసిడిఎస్ కార్యాలయంలో రేణుమాకులపల్లి సెక్టార్ పరిధిలోని అంగన్వాడీ కార్యకర్తలతో సమావేశం జరిగింది. నెలవారి ప్రగతి నివేది కలను పరిశీలించారు. రికార్డులు ప్రతి కార్యకర్త సక్రమంగా నిర్వహించా లన్నారు. ఎక్కడ అవకతవకలు జరగకుండా పౌష్టికాహారం తో పాటు ప్రభుత్వ సంక్షేమ పథకాలు కూడా అర్హులైన వారికి అందించే విధంగా చూడా లన్నారు. కేంద్రాల నిర్వహణలో నిర్లక్ష్యం చేయకూడదన్నారు. కేంద్రాలకు వచ్చే చిన్నారులు, గర్భిణులు, బాలింతలు పౌష్టికాహారం పంపిణీతో పాటు ఆరోగ్య సలహాలు సూచనలు ఇవ్వా లన్నారు. విధి నిర్వహణలో నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు.

నిరుపయోగంగా గ్రామచావిడి

- మరమ్మతులు చేస్తే ప్రభుత్వానికి ఆదాయం

ప్రజాశక్తి-బి.కొత్తకోట

పట్టణంలో 1970లో నిర్మించిన గ్రామ రెవెన్యూ కార్యాలయం (గ్రామచావిడి) నిరుపయోగంగా మారింది. వివరాల్లోకి వెళితే ఇటీవల నగర పంచాయతీగా రూపాంతరం చెందిన తర్వాత పట్టణం వ్యాపార కేంద్రంగా శరవేగంగా అభివృద్ధి చెందుతోంది. ముఖ్య వ్యాపార కేంద్రాలు సొంత బజారుకు వెళ్లే మార్గం మధ్య ఉన్న ఈ గ్రామచావిడి భవనానికి ఎటువంటి మరమ్మతులు చేయకపోవడంతో శిథిలావస్థకు చేరుకుంది. ప్రస్తుతం కురుస్తున్న వర్షాలకు కూలే పరిస్థితి ఏర్పడటంతో చుట్టుప్రక్కల ఉన్నవారు భయాందోళన చెందుతున్నారు. భవనం పక్కనే విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్ ఉండడంతోపాటు, జువెలరీ దుకాణాలు ఉండటంతో ప్రజలు ఇబ్బంది పడుతున్నారు. అందులో నుంచి విషసర్పాలు రోడ్డుపై వస్తున్నాయని వ్యాపా రస్తులు వాపోతున్నారు .ఇప్పటికైనా ప్రభుత్వం విలువైన పాత భవనాలను మరమ్మతులు చేయాలని, లేనియెడల పాత భవనం స్థానంలో కొత్త భవనం నిర్మించి దుకాణాల ఏర్పాటు అనుకూలంగా భవనం నిర్మిస్తే ప్రభుత్వానికి ఆదాయం వస్తుందని ప్రజలు అభిప్రాయపడుతున్నారు.నగర పంచాయతీ అధికారులు ఈ విషయాన్ని పరిగణలోకి తీసుకొని నగర పంచాయతీకి ఆదాయం చేకూర్చేలా వ్యాపార సముదాయాలను నిర్మించి,నగర పంచా


నిరుపయోగంగా గ్రామచావిడి భవనం

యతీ ఆదాయం పెరిగేలా చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.ఈ విషయంపై కమిషనర్ పి.ఆర్ మనోహర్‌ను వివరణ కోరగా రెవెన్యూ అధికా రులు భవనాన్ని ఇంకా నగర పంచాయతీకి అప్పగిం చలేదని, తహశీల్దార్‌తో చర్చించి భవనాన్ని ఉపయో గంలోకి తీసుకొస్తామని తెలిపారు.


-కమిషనర్ పి.ఆర్.మనోహర్

అభివృద్ధి, సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం :'కొరముట్ల'


సచివాలయ, ఆర్‌బికె సిబ్బందితో ప్రభుత్వ విప్ కొరముట్ల శ్రీనివాసులు

ప్రజాశక్తి-పెనగలూరు

అభివృద్ధి, సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయమని ఎమ్మెల్యే కొరముట్ల శ్రీనివాసులు పేర్కొన్నారు. శనివారం మండల పరిధిలోని నారాయణ నెల్లూరు సచివాలయ పరిధిలో గ్రామ సచివాలయం, వైఎస్ఆర్ విలేజ్ క్లినిక్, రైతు భరోసా కేంద్రాలను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా కొర ముట్ల మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్మోహన్‌రెడ్డి సచివా లయ వ్యవస్థను తీసుకువచ్చి పరిపాలనలో విప్లవాత్మకమైన మార్పులు తీసుకొచ్చారని అన్నారు. వాలంటీర్ల ద్వారా సంక్షేమ ఫలాలు నేరుగా ప్రజ లకు అందేలా వ్యవస్థను ఏర్పాటు చేసి ఇతర రాష్ట్రాలకు ఆదర్శంగా తీర్చి దిద్దిన ఘనత సిఎంకే దక్కుతుందన్నారు. రైతును రారాజును చేసే దిశగా రైతు భరోసా కేంద్రాలను ఏర్పాటు చేసి, రైతు పక్షపాతి ప్రభుత్వంగా ఖ్యాతి గడిచిందని అన్నారు. రైతులు రైతు భరోసా కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో స్కిల్ డెవలప్మెంట్ చైర్మన్ అజయ్ రెడ్డి, అగ్రికల్చర్ ఎఒ పవన్ కుమార్ మండల కన్వీనర్ చక్రపాణి, కోమాం తరాజుపురం సర్పంచ్ రాజమ్మ, జడ్‌పిటిసి సుబ్బరాయుడు, ఎంపిడిఒ వరప్రసాద్ సచివాలయ సిబ్బంది, పాల్గొన్నారు.

ప్రజారోగ్యానికి అండగా 'ఆరోగ్య సురక్ష'

ప్రజాశక్తి-మదనపల్లె అర్బన్

ప్రజారోగ్యానికి అండగా జగనన్న ఆరోగ్యసురక్ష కార్యక్రమాన్ని ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్మోహన్‌రెడ్డి చేపట్టారని మదనపల్లి ఎమ్మెల్యే నవాజ్‌బాషా పేర్కొన్నారు.శనివారం 8,9 వార్డులకు సంబంధించి జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం 9వ వార్డు కౌన్సిలర్ పాల్ చంద్రశేఖర్,8వ వార్డు ఇంచార్జ్ పసుపు రవిల ఆధ్వర్యంలో జరిగింది.ఈ సందర్భంగా ఎమ్మెల్యే నవాజ్ బాషా మాట్లాడుతూ తన తండ్రి స్వర్గీయ వై.ఎస్.రాజశేఖర్ రెడ్డి ఆశయ సాధన కోసం కృషి చేస్తూ సంక్షేమ పాలన అందిస్తున్నారని కొనియాడారు.నిరంతరం ప్రజలకు మంచి చేస్తున్న ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డిని మరోసారి ఆశీర్వదించాలన్నారు. అనంతరం మున్సిపల్ వైస్ చైర్మన్ జింక వెంకటా చలపతి మాట్లాడుతూ మేనిఫెస్టోలో ఇచ్చిన హామీలను తూచా తప్పకుండా నెరవేరుస్తున్నారన్నారు. కులమతాలకు అతీతంగా సంక్షేమ పథకాల అమలు చేస్తూ అర్హత ఉన్న ప్రతి కుటుంబానికి లబ్ధి చేకూరుస్తున్నారన్నారు. కార్యక్రమంలో మునిసిపల్ కమీషనర్ కె.ప్రమీల, డిఇశిరీష, కౌన్సిలర్లు పి.రాజేష్, ఎస్.వి.రమణ, ఈశ్వర్‌నాయక్, శ్రీనివాసులు, రామిశెట్టి శివయ్య, సుగుణ ఆంజనేయులు, బొమ్మాడి రామకృష్ణారెడ్డి, రేణుకమ్మకో-ఆప్షన్ మెంబర్ శారదమ్మ, క్రిస్టియన్ సెల్ జిల్లా అధ్యక్షులు జాన్‌బాబు పాల్గొన్నారు. **నిమ్మనపల్లి :** ప్రజల ఆరోగ్యానికి అండగా జగనన్న ఆరోగ్య సురక్ష నిలుస్తోం దని ఎంపిపి నరసింహులు అన్నారు. శనివారం నిమ్మనపల్లి మండలంలోని తవళం సచివాలయం వద్ద జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని వైసిపి నాయకులు శంకర, గంగాధర, రవి, గోపాలకృష్ణ, సర్పంచు రెడ్డప్ప ఆధ్వర్యంలో మెడికల్ ఆఫీసర్ డాక్టర్ రమేష్ బాబు, ఎంపిడిఒ శేషగిరిరావు, తహశీల్దార్ మంజుల నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి ప్రజల సంక్షేమానికి, రాష్ట్ర అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తున్నారని అన్నారు. ప్రతి


మదనపల్లి : మహిళకు మందులను అందిస్తున్న ఎమ్మెల్యే నవాజ్‌బాషా

గ్రామంలోనూ, పల్లెలోనూ వైద్య ఆరోగ్య సిబ్బంది, వాలంటీర్లు ప్రజల ఆరోగ్యాన్ని సర్వే చేసి, ఆరోగ్య సమస్యలతో బాధపడుతున్న వారిని గుర్తించి,వారికి వైద్య బృందమే నేరుగా ఇంటికి వెళ్లి వైద్య పరీక్షలను, వైద్య సేవలను అందించి, మందులను పంపిణీ చేసేలా చర్యలు చేపట్టినట్లు తెలిపారు. గ్రామీణ స్థాయిలోనే జగనన్న ఆరోగ్య సురక్ష ద్వారా ప్రత్యేక వైద్య శిబిరాలను నిర్వహించి, మహిళలకు, వృద్ధులకు, కంటి సమస్యలతో బాధపడుతున్న వారికి, బీపీ, షుగర్ వంటి సమస్యలు కలిగిన వారికి 104 రకాల పరీక్షలు చేసి వైద్య సేవలు అందిస్తున్నట్లు వివరించారు. కార్యక్ర మంలో వైసిపి మండల అధ్యక్షులు సదాశివరెడ్డి, సింగల్ విండో అధ్యక్షులు రెడ్డిశేఖర్ రెడ్డి, వైస్ ఎంపిపి జయప్రకాశ్ రెడ్డి, మండల సచివాలయాల కన్వీనర్ రామమోహన్ రెడ్డి, ఎంపిడిఒ శేషగిరిరావు, మెడికల్ ఆఫీసర్ డాక్టర్ రమేష్‌బాబు, డాక్టర్ దీక్షితారాణి, సర్పంచులు చంద్రాయుడు, రెడ్డప్ప, ఎపిఒ రమేష్, విఆర్ఒ రామకృష్ణ, పంచాయతీ కార్యదర్శి వెంకటరమణారెడ్డి, అంగన్వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.

ప్రజలు ఆర్థికంగా ఎదగాలన్నదే సిఎం ధ్యేయం : 'చింతల'

ప్రజాశక్తి-కలకడ

రాష్ట్ర ప్రజలు ఆర్థికంగా ఎదగాలన్నదే ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి ఆశయంగా పెట్టుకున్నారని ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డి పేర్కొన్నారు. శనివారం మండలంలోని బాలయ్య గారిపల్లి పంచాయతీలోని ఎర్రయ్య గారిపల్లెలో నిర్వహించిన గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలతో ప్రజలు ఆర్థికంగా ఎదుగు తున్నారని, ప్రతి ఒక్కరూ మరొకసారి ముఖ్యమంత్రి జగన్ మోహన్‌రెడ్డిని ఆదరించాలని, ఆయన ప్రజలను కోరి వారి సమస్యలను అడిగి తెలుసుకుని పరిష్కరించారు. కార్యక్రమంలో ఎంపిపి శ్రీదేవి రవికుమార్, పార్టీ కన్వీనర్ కమలాకర్ రెడ్డి, సింగల్ విండో అధ్యక్షులు వెంకటరమణారెడ్డి, ట్రాన్స్‌కో ఎఇ వరప్రసాద్, తహశీల్దార్ ప్రదీప్, ఎంపిడిఒ పరమేశ్వర్ రెడ్డి, ఎపిఒ చెన్నకేశవులు, ఎపిఎం రమేష్. సిఐ


ప్రజా సమస్యలను తెలుసుకుంటున్న ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డి

నాగేంద్ర, ఎస్ఐ తిప్పేస్వామి, మండల స్థాయి అధికారులు, వైసిపి నాయకులు పాల్గొన్నారు.

వాల్మీకి బోయల అభ్యున్నతి టిడిపితోనే సాధ్యం:'చమర్తి'


వాల్మీకి చిత్రపటానికి నివాళి అర్పిస్తున్న చమర్తి జగన్మోహన్‌రాజు

ప్రజాశక్తి-మదనపల్లె అర్బన్

వాల్మీకి బోయల అభ్యున్నతి టిడిపితోనే సాధ్యమని టిడిపి రాజంపేట పార్లమెంట్ అధ్యక్షులు చమర్తి జగన్మోహన్‌రాజు స్పష్టం చేశారు. శనివారం తెలుగుదేశం పార్టీ నాయకులు,కార్యకర్తలు తిరుపతి రోడ్డులోని రాజంపేట పార్లమెంట్ కార్యాలయంలో వాల్మీకి మహర్షి జయంతి వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. ఈ వేడుకలకు చమర్తి జగన్మోహ న్‌రాజు ముఖ్య అతిథిగా హాజరుకాగా యాలగిరి దొరస్వామి నాయుడు, ఆర్.జె.వెంకటేష్,పి.సురేంద్ర యాదవ్,సీడ్స్ మల్లికార్జున నాయుడు, రాటకొండ మధుబాబు,దుర్గాప్రసాద్, చీకలబైలు సర్పంచ్ ప్రభాకర్,పఠాన్ ఖాదర్ ఖాన్,శ్రీరాములు,ఉమేష్ చంద్ర,ముద్దు కృష్ణ నాయుడు హాజరయ్యారు. ఈ సందర్భంగా జగన్ మోహన్ రాజు మాట్లాడుతూ వాల్మీకులకు ఎస్‌టి జాబితా పునరుద్ధరణ విషయంలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు మోసం చేశాయన్నారు.

దిగువపల్లిలో వాల్మీకి మహర్షి విగ్రహావిష్కరణ

నిమ్మనపల్లి : మండల పరిధిలో వాల్మీకి మహర్షి జయంతి వేడుకలను వాల్మీకి సంఘ సభ్యులు ఘనంగా నిర్వహించారు. శనివారం మండలంలోని తవళం, నిమ్మనపల్లి, దిగువపల్లిలో మహాకవి వాల్మీకి మహర్షి జయంతిని పురస్కరిం చుకుని వాల్మీకి, బోయలు ప్రత్యేక పూజలు చేసి ఘనంగా జరుపుకున్నారు. దిగువపల్లిలో శ్రీమహర్షి వాల్మీకి సంఘం, యువజన వాల్మీకి సంఘం ఆధ్వర్యంలో వాల్మీకి మహర్షి విగ్రహాన్ని ఆవిష్కరించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథు లుగా ఎంపిపి నరసింహులు, వైస్ ఎంపిపి జయప్రకాశ్ రెడ్డి, సర్పంచ్ చంద్రా యుడు, మాజీ మండల అధ్యక్షులు ఆర్ఐ రమణారెడ్డి, మండల సచివాల యాల కన్వీనర్ రామ మోహన్ రెడ్డి, వాల్మీకి సంఘం నాయకులు హాజర య్యారు.

వడ్డెర చైతన్య సభను విజయవంతం చేద్దాం

ప్రజాశక్తి-పీలేరు

పీలేరు నియోజకవర్గ స్థాయి వడ్డెర్ల చైతన్య సభను విజయవంతం చేద్దామని పీలేరు బిసి సంఘం నాయకులు తెలిపారు. శనివారం పీలేరులో వడ్డెర్ల చైతన్య సభ విజయవంతాన్ని కోరుతూ ప్రచార కరపత్రాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ వడ్డెరలు సామాజిక, ఆర్థిక, రాజకీయ, విద్యా, ఉద్యోగ రంగాల్లో వెనుకబడి ఉన్నారని అన్నారు. స్వాతంత్ర్యం వచ్చి 77 ఏళ్లు అయినా మిగిలిన కులాలతో పోల్చుకుంటే తాము బాగా వెనుకబడి వుండటం, అభివృద్ధికి దూరంగా ఉండటం దురదృష్టకరమన్నారు. చట్ట సభలలోనూ తమకు ప్రవేశం లేదన్నారు. జిల్లా పరిషత్ చైర్మెన్ నుండి పార్లమెంట్ వరకు కూడా వడ్డెర కులస్తులు లేకపోవడం, హైకోర్టు, సుప్రీంకోర్టు న్యాయమూర్తులు, ఐఎఎస్, ఐపిఎస్ లాంటి అధికారులు ఇంతకు లేకపోవడం వడ్డెర్ల వెనుకబాటుతనానికి నిదర్శనమని చెప్పారు. నవంబర్ 8న వ్యవసాయ మార్కెట్ కమిటీ ఆవరణంలో పీలేరు నియోజకవర్గ వడ్డెర్ల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో జరిగే వడ్డెర్ల మహా చైతన్య సదస్సులో తీసుకునే తీర్మానాలను మంత్రి పెద్దిరెడ్డి రామచం ద్రారెడ్డి, ఎంపీ పెద్దిరెడ్డి వెంకట మిధున్‌రెడ్డి, ఎమ్మెల్యే చింతల రామ చంద్రారెడ్డి ద్వారా ప్రభుత్వం దృష్టికి తీసుకు వళ్లడానికి కృషి


కరపత్రాలు ఆవిష్కరిస్తున్న నాయకులు

చేస్తున్నామని తెలియజేశారు. రాబోయే ఎన్నికల్లో జనాభా ప్రాతిపదికన ఎమ్మెల్యే, ఎంపీ సీట్లు కేటాయిం చాలని విజ్ఞప్తి చేయను న్నామన్నారు. కార్యక్రమంలో బిసి సంఘం జిల్లా ఉపాధ్యక్షులు శ్రీనివాసులు, ఏఎంసి చైర్మన్ సి. ఎల్లయ్య, రాష్ట్ర గిడ్డంగుల సంస్థ డైరెక్టర్ నాగరాజమ్మ, నాయకులు బివి రమణ, బాలరాజ్, బి. రమణ, డి. రమణ, కె. చంద్రయ్య, ఏవి రమణ, టి .రామకృష్ణ పాల్గొన్నారు.


పోస్టర్లు ఆవిష్కరిస్తున్న సిపిఎం నాయకులు

ప్రజా రక్షణభేరిని జయద్రం చేయండి

ప్రజాశక్తి-ఓబులవారిపల్లి

అసమానతలులేని అభివృద్ధి, ప్రజాస్వామ్య పరిరక్షణకోసం, లౌకిక రాజ్యాంగ పరిరక్షణ కోసం, సిపిఎంఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగానిర్వహిస్తున్న ప్రజారక్షణభేరి బస్సుజాతాను బహిరంగసభలను జయప్రదంచేయాలని మండల సిపిఎం పార్టీ కార్యదర్శి ఎం.జయరామయ్య పేర్కొన్నారు. సిపిఎం ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా మూడు బస్సు జాతలనునిర్వహిస్తుందని 30న కర్నూలు జిల్లా నుంచి బయలు 3న సాయంత్రం మదనపల్లికి చేరు కుంటుందని తెలిపారు. అనంతరం పోస్టర్ విడుదల చేశారు. ఈసందర్భంగా నిర్వ హించే బహిరంగ సభలను జయప్రదం చేయాలని వారుపిలుపునిచ్చారు. ఈ సమాఎ ేశంలో మండల కార్యదర్శిఎం జయరామయ్య, సిపిఎం శాఖ సభ్యులు సి హరిప్రసాద్, నాగిపోగు పెంచిలయ్య, కెవి.రమణ పాల్గొన్నారు.


ఆర్‌బికె చైర్మన్ కుటుంబ సభ్యులతో ఎమ్మెల్యే ద్వారకనాథ్‌రెడ్డి

గెలుపే లక్ష్యంగా పనిచేయండి : ఎమ్మెల్యే

ప్రజాశక్తి- బి.కొత్తకోట

వచ్చే సార్వత్రిక ఎన్నికల్లో వైసిపి గెలుపే లక్ష్యంగా పనిచేద్దామని ఎమ్మెల్యే పెద్దిరెడ్డి ద్వారకనాథ్‌రెడ్డి పిలుపునిచ్చారు. శనివారం బి.కొత్తకోట ఆర్‌బికె చైర్మన్ అనిత సంజీవరెడ్డి నివాసానికి వెళ్లి వారి కుటుంబ సభ్యులను ఆప్యాయంగా పలకరించి వారితో కాసేపు మాట్లాడారు. అక్కడికి వచ్చిన నాయకులు, కార్యకర్తలతో మాట్లాడారు. ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి అద్భుత మైన పాలనను అందిస్తున్నారని,ఆయన ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు దేశానికి ఆదర్శమని కొనియాడారు. ప్రభుత్వం అమలు చేస్తున్న ప్రజలకి విస్తృతంగా తీసుకెళ్లి మరోసారి వైసిపి అధికారంలోకి రావాల్సిన ఆవశ్యకతను వివరించా లన్నారు. ప్రతి కార్యకర్త ఓ సైనికుడిలా పనిచేసి 2024లో జగన్మోహన్ రెడ్డిని మరోసారి ముఖ్యమంత్రిగా చేయాలన్నారు.వచ్చే ఎన్నికల అనంతరం టిడిపి కనుమరుగవడం ఖాయమని ఆయన వెల్లడించారు.

తంబళ్లపల్లెలో 2.14 లక్షల ఓటర్లు

ప్రజాశక్తి -తంబళ్లపల్లె

తంబళ్లపల్లె నియోజకవర్గంలో మొత్తం 2.14.560 ఓట్లు నిర్ధారించినట్లు తహశీల్దార్ శ్రీనివాసులు విలేకరులకు తెలిపారు. ఇందులో పురుష ఓటర్లు 1,05,984 లక్షలు, స్త్రీల ఓటర్లు 1,08,566 లక్షలు, ఇతరులు పదిమంది ఓటర్లు ఉన్నట్లు తెలిపారు. తంబళ్లపల్లె మండలంలో పురు షులు15,563 స్త్రీలు15,912 ఇతరులు ఇద్దరు ముల కలచెరువులో పురుషులు17,667 స్త్రీలు18,305 పెద్దమండెంలో పురుషులు13,159. స్త్రీలు 13,254 ఇతరులు ఐదు మంది.పెద్ద తిప్ప సముద్రం పురుషులు19,869 స్రీలు19,994 ఇతరులు ఒకరు. కురబలకోటలో పురుషులు16,137 స్త్రీలు16,818 బి కొత్తకోటలో పురుషులు23,589 స్త్రీలు24,283 ఇతరులు ఇద్దరు మొత్తం తంబళ్లపల్లి నియోజకవర్గం లో2,14,560 మంది ఓటర్లు గా గుర్తించినట్లు చెప్పారు.

రైతులకు సకాలంలో ఎరువులు అందించాలి

ప్రజాశక్తి-లక్కిరెడ్డిపల్లి

ఈ రబీ సీజన్‌కు సంబంధించిన ఎరువులు అందుబాటులో ఉన్నాయని రైతులకు సకాలంలో అందించాలని వ్యవసాయ అధికారి రమేష్ బాబురావు వ్యవసాయ సిబ్బందికి సూచించారు. శనివారం మండలంలోని దప్పేపల్లి, ఎర్రగుడి ,అనంతపురం రైతు భరోసా కేంద్రాలను ఆయన పరిశీలించారు. ముందుగా ఈ రబీ సీజన్ కు సంబంధించిన ఎరువులు యూరియా, డిఎపి, మిక్సర్, ఎంఒపి, సూపర్ ఎరువులు ప్రతి ఆర్బికే కేంద్రంలో అందుబాటులో ఉన్నాయని రైతులకు తెలియజేసి ఎరువులు అందించాలన్నారు. అలాగే 2023వ సంవత్సరంలో పంట సాగుచేసే ప్రతి రైతు ఈక్రాప్ బుకింగ్ చేయించుకున్న రైతుల సామాజిక జాబితాను ఆర్‌బికెలలో బోర్డులు ఏర్పాటు చేసి రైతులకు తెలపాలన్నారు. పంట సాగు చేసిన రైతుల పేర్లు జాబితాలో లేకుంటే పంట సాగు వివరాలను పరిశీలించి పేర్లు ఎక్కించాలన్నారు. పంట సాగు చేసి వేరే పంట నమోదు అయి ఉంటే వాటిని కూడా మార్పు చేయాలన్నారు. అభ్యంతరాలు తొందరగా మార్పులు చేర్పులు చేయలన్నారు. గ్రామస్థాయిలో ఈ క్రాప్ బుకింగ్ వివరాలు రైతులకు చదివి వినిపించాలన్నారు. ఎరువులు ప్రభుత్వం నియమించిన ధరలకే విక్రయించాలన్నారు. కార్యక్రమంలో బిటిఎం రమేష్ రెడ్డి, విఎఎ నాగరాజు హరిత పాల్గొన్నారు.

బాల్యవివాహాలపై అవగాహన సదస్సు

గాలివీడు : మండలంలోని పకీరరెడ్డిగారిపల్లెలో అంగన్వాడీ కేంద్రంలో శనివారం సిడిపిఒ ఆధ్వర్యంలో వాల్మీకి జయంతి సందర్భంగా నివాళులు అర్పించారు. కస్తూర్బా బాలికల పాఠశాలలో బాల్యవివామాలపై అవగాహన కల్పించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ బాల్య వివాహాలు చేసుకోవడం చట్టరీత్యా నేరమని అన్నారు. బాల్యవివాహాలు జరిగితే మా దృష్టికి తీసుకుని రావాలని సూచించారు. మీ బంగారు భవిష్యత్ నాశనం చేసుకోవద్దని బాల్యవివాహాలు తగిన సమాచారం మేరకు 1098 టోల్ ఫ్రీ నెంబర్‌కు సమాచారం ఇవ్వాలని తెలిపారు. కార్యక్రమంలో సిడిపిఒ పద్మావతి సూపర్వైజర్‌లు సోనీ, తులసమ్మ హైమావతి, లక్ష్మీదేవి, అంగన్వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.

క్రైం కార్నర్

నాటుసారా నిందితుడు అరెస్టు

ప్రజాశక్తి- కలకడ

నాటు సారా స్వాధీనం చేసుకొని వ్యక్తిని అరెస్ట్ చేసినట్లు ఎస్ఐ తిప్పేస్వామి తెలిపారు. మండలంలోని కోన పంచాయితీ కోనకు చెందిన పఠాన్ సాబ్‌జాన్ అనే వ్యక్తి నాటు సారాను తరలిస్తున్నట్లు సమాచారం రావడంతో తన సిబ్బందితో దాడులు నిర్వహించినట్లు తెలిపారు.ఈ దాడులలో రాతికుం టపల్లి పంచాయతీ కోనక్రాస్ వద్ద పది లీటర్ల నాటుసారాను కలిగి ఉన్నట్లు గుర్తించా మన్నారు. అతని వద్ద నుంచి పది లీటర్ల నాటు సారాను స్వాధీనం చేసుకుని, అరెస్టు చేసి కోర్టులో హాజరు పరిచినట్లు తెలిపారు.ఈ దాడులలో హెడ్ కాని స్టేబుల్ తోట హరిబాబు, రమణనాయక్, రియాజ్, డ్రైవర్ రమేష్ పాల్గొన్నారు.

గుర్తుతెలియని వాహనం ఢీకొని వ్యక్తి మృతి

ప్రజాశక్తి-నందలూరు

కడప-చెన్నై ప్రధాన రహదారిలోని నందలూరు బస్టాండు కూడలిలో వాహనం ఢీకొని వ్యక్తి మృతి చెందిన సంఘటన శనివారం మధ్యాహ్నం చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల మేరకు.. నాగిరెడ్డిపల్లె మేజర్ గ్రామపంచాయతీ తోట పాలెం చెందిన లహత్(57) అనే వ్యక్తి బేల్దారి పనికి వెళ్లి టాబ్లెట్స్ కోసం బస్టాండ్ సర్కిల్ నందు రోడ్డు దాటుతుండగా కడప నుంచి రాజంపేట వైపు వెళ్ళు బొలెరో వాహనం ఢీకొనడంతో లహత్ అక్కడికక్కడే మృతి చెందినట్లు తెలిపారు. అనంతరం వాహనం ఆపకుండా వెళ్లడంతో స్థానికులు ఆకేపాడు క్రాస్ వద్ద పట్టుకొని స్థానిక పోలీసులకు అప్పగించినట్లు తెలిపారు. మృతదేహాన్ని శవపరీక్ష నిమిత్తం రాజంపేట ప్రభుత్వ ఆస్పత్రికి తరలించి సంఘటనపై కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు